LV Prasad Eye Institute

# కంటిలో తెల్లని మచ్చ – కార్నియా సంబంధిత కణితి కావచ్చు

*ప్రపంచవ్యాప్తంగా కార్నియా అంధత్వానికి కార్నియా సంబంధిత కణితి ఒక ముఖ్య కారణం*


డా రోహిత్ దురేజా

కన్సల్టెంట్

ది కార్నియా ఇన్స్టిట్యూట్

జిఎంఆర్ వరలక్ష్మి (జిఎంఆర్వి) ప్రాంగణం, విశాఖపట్నం

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ


భారతదేశంలో 50 ఏళ్లకన్నా తక్కువ వయసువారిలో అంధత్వానికి **కార్నియా అంధత్వం** ప్రధాన కారణం. ప్రపంచవ్యాప్తంగా కార్నియా అంధత్వానికి **ఒక కార్నియా కణితి** ఒక ప్రధాన కారణం మరియు కార్నియా కణితికి అత్యంత సాధారణ ప్రమాద సూచిక కంటి గాయం. చూపు తగ్గడంతోపాటు కంటి ముందుభాగంలో ఒక తెల్లని మచ్చ ఏర్పడటానికి కారణమయ్యే ఒక కంటి ఇన్ఫెక్షన్ కార్నియా కణితి. ఇది కనురెప్పల వాపు, కంటిలో నొప్పి, ఎర్రబడటం, నీరుకారడం మరియు స్రావం మరియు కాంతికి సున్నితత్వం (ఫొటోఫోబియా) వంటి ఇతర సంకేతాలు మరియు లక్షణాలతో సంబంధితంగా ఉంటుంది.

"చూపును శాశ్వతంగా ప్రభావితం చేయగల దాని సామర్థ్యం కారణంగా, కార్నియా కణితి వైద్యపరంగా ఒక అత్యవసర స్థితి, మరియు వెంటనే చికిత్స చేయకపోతే అంధత్వానికి దారితీయవచ్చు. చికిత్స చేయని లేదా అసమగ్రంగా చికిత్స జరిగిన కార్నియా కణుతుల దుష్ప్రభావాలలో చూపును బలహీనపరిచే మసకబారిన మచ్చ, కార్నియా చిల్లులు పడటం, కంటి ఒత్తిడి పెరుగుదల, శుక్లం ఏర్పడటం మరియు కంటి ఇతర భాగాలకు ఇన్ఫెక్షన్ వ్యాపించడం (స్క్లెరిటిస్, ఎండోఫ్థాల్మిటిస్, పానోఫ్థాల్మిటిస్) ఉంటాయి. వీటివలన కొన్ని అరుదైన సందర్భాలలో ఇన్ఫెక్షన్ మెదడుకు లేదా రెండవ కంటికి వ్యాపించడాన్ని అరికట్టడానికి కంటిని తొలగించవలసిన అవసరం ఉండవచ్చు. కార్నియా కణితిని సూచించే లక్షణాలు మీకు ఉన్నట్లయితే, వెంటనే సంరక్షణ పొందండి" అన్నారు **డా రోహిత్ దురేజా, కార్నియా కన్సల్టెంట్, జిఎంఆర్ వరలక్ష్మి (జిఎంఆర్వి) ప్రాంగణం, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, విశాఖపట్నం.**



**ఈ క్రింది సందర్భాలలో మీకు కార్నియా కణితి వచ్చే ప్రమాదం ఉంటుంది:**

- కంటికి గాయం లేదా ఇన్ఫెక్షన్ (కూరలు/పళ్ల పదార్థాలతో గాయాలతో సహా, ఉదా. – కాయలు మరియు మొక్కజొన్న తింటున్నప్పుడు వాటి పదార్థం అనుకోకుండా కంటిలో పడితే లేదా పొలాలలో పనిచేసేప్పుడు అయిన గాయాలు) సంభవించినప్పుడు;
- స్టెరాయిడ్ కంటి మందుచుక్కలు వాడినప్పుడు;
- పొడిబారిన కళ్ళు ఉన్నప్పుడు;
- మధుమేహం ఉన్నప్పుడు;
- మీ కాంటాక్ట్ లెన్సులు పెట్టుకునే సమయంలో సముచితమైన జాగ్రత్త తీసుకోకపోతే కణుతులు రావచ్చు.

**చికిత్స:**

- యాంటీబయాటిక్స్ (బాక్టీరియా ఇన్ఫెక్షన్లకు), యాంటీఫంగల్స్ (ఫంగల్ ఇన్ఫెక్షన్లకు) మరియు యాంటీవైరల్స్ (వైరల్ ఇన్ఫెక్షన్లకు) ఉన్న కంటి మందుచుక్కలు సాధారణ చికిత్సలు.
- కంటి మంట మరియు వాపు తగ్గించడానికి అప్పుడప్పుడూ స్టెరాయిడ్ కంటి మందుచుక్కలను సూచిస్తారు. స్టెరాయిడ్ మందుచుక్కలు ఇన్ఫెక్షన్ తీవ్రం చేయవచ్చు. కాబట్టి, స్టెరాయిడ్ మందుచుక్కలు వాడటంగురించి మీరు మీ డాక్టర్ సలహాలను తప్పకుండా పాటించాలి.
- అవసరమయితే ఓరల్ మందులు లేదా ఇంజెక్షన్ ఇవ్వవచ్చు.
- పాడయిన కార్నియాను ఒక ఆరోగ్యవంతమైన దాత కార్నియాతో మార్పిడిచేసే కార్నియా మార్పిడి శస్త్రచికిత్స ఈ క్రింది సమయాలలో చేయబడుతుంది:
  - మందులు ఇచ్చి చికిత్స చేసిన తరువాత కణితి మానినప్పటికీ, కొన్నిసార్లు ఒక గుర్తించగల కార్నియా మచ్చ ఉండిపోతుంది. ఇది చూపును తగ్గిస్తుంది. ఇటువంటి సందర్భంలో, చూపును మెరుగుపరచడానికి మార్పిడి చేయవచ్చు.
  - అది తీవ్రంగా ఉండి, మందులతో చికిత్స చేయలేనప్పుడు మార్పిడి చేయవలసి ఉంటుంది.

**నివారణ:**

- మీకేదైనా కంటి సమస్య ఉంటే, వీలైనంత త్వరగా మీ కంటి డాక్టరును సంప్రదించండి; స్వల్ప గాయాలుకూడా కార్నియా కణితికి దారితీయవచ్చు.
- కౌంటరునుంచి కొనుగోలు చేసే స్టెరాయిడ్ కంటి మందుచుక్కల ఉపయోగాన్ని నివారించాలి.
- దుమ్ముగా ఉన్న పరిసరాలలో పనిచేసేటప్పుడు కంటి రక్షణను పెట్టుకోవాలి.
- మీరు కాంటాక్ట్ లెన్స్ ఉపయోగిస్తుంటే:
  - లెన్సులను ముట్టుకునే ముందు తప్పనిసరిగా చేతులు కడుగుకోండి.
  - పడుకునేముందు మీ లెన్సులను తీసిపెట్టండి.
  - లెన్స్ ద్రావకంతో వాటిని జాగ్రత్తగా శుభ్రం చెయ్యండి, పంపు నీళ్ళతో చెయ్యకండి.
  - రాత్రిపూట డిస్ఇన్ఫెక్టింగ్ ద్రావకంలో భద్రపరచండి.
  - మీ లెన్స్ కేసును క్రమబద్ధంగా శుభ్రం చేయండి.

- మీ కళ్ళకు చికాకు కలిగినప్పుడు మీ లెన్సులను తీసేయండి.
- మీ కళ్ళు సరయ్యేవరకూ వాటిని తిరిగి పెట్టుకోకండి.
- మీ డాక్టర్ సలహా మేరకు మీ కాంటాక్ట్ లెన్సులను మార్చండి.

**జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణంలో కార్నియా సేవలు:**

- ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కార్నియా కణుతులను విజయవంతంగా నిర్వహించేందుకు శిక్షితులైన కార్నియా నిపుణులు మరియు మైక్రోబయాలజిస్టుల సహాయంతో సమగ్ర, అధునాతన ప్రత్యేక సంరక్షణా కార్నియా సేవలను (రోగనిర్ధారణ మరియు శస్త్రచికిత్స సంరక్షణతోసహా) అందిస్తున్నది.
- కార్నియా కణితి చికిత్సా ప్రతిపాదనలను మరియు ఫలితాలను మెరుగుపరచడానికి పరిశోధనను కొనసాగిస్తున్నది.